ఈనాడు

THE LARGEST

విజయవాడ 8-7-2023 శనివారం సిటీ సంపుటి 49 . సంచిక 329

nu, Karimnagar, Ra ... uran Kadapa, Niz

# సముద్రంలో మత్స్యసంపదను గుర్తించేలా కొత్త టెక్నాలజీ

- కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు

ఈనాడు, అమరావతి: మత్స్యరంగంలో అత్యాధునిక టెక్నాలజీని అందుబాటులోకి తెస్తామని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. రాష్ట్ర పర్యటనకు వచ్చిన ఆయన విజయవాడలోని పార్టీ నేతలతో శుక్రవారం కొద్దిసేపు సమాశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఆక్వారంగంలో ఏపీ ముందంజలో ఉందన్నారు. మత్స్యకారుల సంక్షేమం కోసం సముద్రంలో మత్స్యసంపద ఎక్కువగా ఏ ప్రాంతంలో ఉంటుందో ముందుగానే తెలియజేసే టెక్నాలజీని అందుబాటులోకి తెస్తున్నామని తెలిపారు.

## ప్రజలపై ధరల భారం: మాధవ్

రాష్ట్ర ప్రభుత్వ నిర్వాకంవల్ల ప్రజల దైనందిన జీవితంపై ఖర్చుల భారం పడుతోందని భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీవీఎన్ మాధవ్ మండిపడ్డారు. నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగినందున ప్రజలు అప్పుల పాలవుతున్నారని విమర్శించారు. విజయవాడలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. రిటైల్ మార్కెట్‌లో ధరల స్థిరీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలూ తీసుకోవడం లేదన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలిగా నియమితులైన పురందేశ్వరి వల్ల భాజపా మరింత బలపడుతుందన్నారు.

## సీఎంను కలిసిన కేంద్రమంత్రి రిజుజు

తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్‌ను కేంద్ర భూవిజ్ఞానశాఖ మంత్రి కిరణ్ రిజిజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు ఎంపీ వి.బాలశౌరి ఉన్నారు.



తాడేపల్లిలోని నివాసంలో తనను కలిసిన కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుకు జ్ఞాపిక అందజేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి. చిత్రంలో ఎంపీ బాలశౌరి

## 2047 నాటికి అగ్రగామిగా భారత్

మచిలీపట్నం(కలెక్టరేట్), న్యూస్‌టుడే: భారత్ 2047 సంవత్సరం నాటికి ప్రపంచంలో అగ్రగామిగా నిలుస్తుందని కేంద్ర భూవిజ్ఞాన శాఖ మంత్రి కిరణ్ రిజిజు చెప్పారు. భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్, ఓషన్ ఇన్‌ఫర్మేషన్ సర్వీసెస్ శాఖల సమన్వయంతో మత్స్యకార వర్గాలకు మచిలీపట్నంలో శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎంపీ వల్లభనేని బాలశౌరి, రాష్ట్ర మంత్రి జోగి రమేశ్ పాల్గొన్న సదస్సులో కిరణ్ రిజిజు మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక వ్యవస్థ ద్వారా మత్స్యకారులు, బోటు యజమానులు, సముద్ర సంబంధిత సంస్థలు, పరిశోధన సంస్థలకు ఎంతో విలువైన సమాచారం ముందుగానే ఇస్తున్నామని చెప్పారు. సునామీ వంటి ప్రకృతి విపత్తులకు సంబంధించిన ముందస్తు హెచ్చరికలు, మత్స్య సంపద వేటకు ఉపయోగపడే విలువైన సమాచారాన్ని ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్‌ఫర్మేషన్ సిస్టం (ఇన్‌కాయిస్) అందిస్తోందని తెలిపారు.